APPSC
Panchayatraj Lab Assistants
Paper – III
Previous Paper (Held on 11- 03 - 2012)

1. పంచాయతీరాజ్ సంస్థల ఆధారంగా వికేంద్రీకరణ ప్రణాళిక విధానాన్ని సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) మహలనోబిస్ కమిటీ
2) రంగరాజన్ కమిటీ
3) నరసింహన్ కమిటీ
4) బల్వంతరాయ్ మెహతా కమిటీ

2. గ్రామీణ క్రమపద్ధతి లేని రంగంలోని ఒక భాగం ఏది?

1) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
2) రుణదాత
3) నాబార్డు
4) వాణిజ్య బ్యాంకులు

3. భూమిలేని శ్రామికుల కోసం ప్రవేశపెట్టిన జాతీయ పథకం ఏది?

1) JRY 2) SGSY 3) RLEGP 4) IRDP

4. పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయగలిగేది?

1) ఉపయోగ సంబంధ ప్రణాళిక
2) వివిధ స్థాయుల ప్రణాళిక
3) స్వల్పకాలిక ప్రణాళిక
4) దీర్ఘకాలిక ప్రణాళిక

5. వ్యవసాయ ధరల కమిషన్ కొత్త పేరు ఏమిటి?

1) వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్
2) వ్యవసాయ ప్రణాళిక కమిషన్
3) వ్యవసాయ కమిషన్
4) గ్రామీణ ధరల కమిషన్

6. ఆంధ్రప్రదేశ్‌లో శూన్య ఆధార బడ్జెటింగ్ విధానాన్ని ఒక ముఖ్య సాధనంగా ఉపయోగించడంలోని ఉద్దేశం ఏమిటి?

1) అదనపు వనరుల పెంపుదల
2) కోశ విధాన క్రమశిక్షణ
3) కేంద్ర గ్రాంటులు కల్పించడం
4) సంక్షేమ వ్యయ పెంపుదల

7. ఆంధ్రప్రదేశ్‌లో ఆవుల తగ్గుదల, గేదెల పెరుగుదలకు కారణం ఏమిటి?

1) ఆవుల హెచ్చు మరణాల రేటు
2) పాల డిమాండు పెరుగుదల, పచ్చిక బయళ్ల తగ్గుదల
3) ఆవుల పాల కంటే గేదె పాల డిమాండు ఎక్కువగా ఉండటం
4) గోవధ ఎక్కువ కావడం

8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళిక బోర్డు అధ్యక్షులు ఎవరు?

1) ప్రధాన మంత్రి 2) ఆర్థిక మంత్రి

3) ప్రణాళిక మంత్రి 4) ముఖ్యమంత్రి

9. ఆంధ్రప్రదేశ్‌కు ఏ ప్రణాళిక నుంచి పూర్తి కేటాయింపులు వస్తున్నాయి?

1) మొదటి ప్రణాళిక 2) రెండో ప్రణాళిక

3) పదో ప్రణాళిక 4) పదకొండో ప్రణాళిక

10. ఆంధ్రప్రదేశ్‌లో పదో పంచవర్ష ప్రణాళిక కాలంలో సాధించిన వృద్ధి రేటు (లక్ష్యం 6.8 శాతం) ఎంత?

1) 5.35% 2) 7.42% 3) 4.59% 4) 8.36%

11. రాష్ట్ర జాతీయోత్పత్తిలో అత్యధిక వాటా ఉన్న రంగం ఏది?

1) వ్యవసాయ రంగం 2) వ్యవసాయేతర రంగం

2) వస్తు తయారీ రంగం 4) సేవల రంగం

12. ఆంధ్రప్రదేశ్ పదో పంచవర్ష ప్రణాళిక కేటాయింపుల్లో ఎక్కువ వాటా పొందిన రంగం ఏది?

1) సామాజిక రంగం 2) నీటిపారుదల

3) ఇంధన రంగం 4) పరిశ్రమలు

13. ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగిత ప్రధానంగా

1) అసంఘటిత, గ్రామీణ 2) సంఘటిత, పట్టణ

3) క్రమపద్ధతి ఉన్న, పారిశ్రామిక 4) క్రమపద్ధతి ఉన్న, పారిశ్రామికేతర

14. DWCRA , DWCUA పథకాలు వేటికి సంబంధించినవి?

1) స్త్రీ విముక్తి పథకాలు 2) స్త్రీ సాధికారత పథకాలు

3) స్త్రీ విమోచన పథకాలు 4) స్త్రీ విద్యా పథకాలు

15. PDS, ICDS పథకాలు వేటికి ఉద్దేశించినవి?

1) సామాజిక భద్రత 2) ఆహార భద్రత

3) కార్మిక సంక్షేమం 4) స్త్రీ సంక్షేమం

16. ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిష్పత్తులు భారతదేశ పేదరిక నిష్పత్తులకు దగ్గరగా ఉన్నాయని చెప్పినదెవరు?

1) దండేకర్, రత్ 2) డాల్టన్, డ్రెజ్

3) మైసర్, పురి 4) క్లెలాండ్, విల్సన్

17. 'మోన్‌శాంటో' వేటిని ఉత్పత్తి చేస్తుంది?

1) క్రిమిసంహారక మందులు 2) బయోటెక్ వస్తువులు

3) ఎరువులు 4) రసాయనిక ఎరువులు

18. ఆంధ్రప్రదేశ్‌లో 2009 - 10లో ధాన్యాల ఉత్పత్తి తగ్గుదలకు కారణం ఏమిటి?

1) నిరుద్యోగిత
2) వ్యవసాయ రుణగ్రస్థత
3) ద్రవ్యోల్బణం
4) క్షామం

19. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో తృతీయ రంగం విలువను ఏ పద్ధతిలో గణిస్తారు?

1) ఆదాయ పద్ధతి
2) వ్యయ పద్ధతి
3) చేర్చబడిన విలువ పద్ధతి
4) ఏదీకాదు

20. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, గణాంక డైరెక్టరేట్ ప్రచురించే గణాంకాలు

1) విదేశీ చెల్లింపుల శేషం
2) స్థూల జాతీయోత్పత్తి
3) నికర జాతీయోత్పత్తి
4) స్థూల రాష్ట్ర జాతీయోత్పత్తి

21. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలకు కారణం

1) వ్యవసాయ రుణగ్రస్థత
2) గ్రామీణ - పట్టణ వలస
3) అవస్థాపన సౌకర్యాల కొరత
4) తక్కువ స్థాయి ఆరోగ్య సౌకర్యాలు

22. గ్రామీణ - పట్టణ వలసలను నివారించడానికి కిందివాటిలో ఏది అవసరం?

1) గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు
2) గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ సౌకర్యాలు కల్పించడం
3) ప్రచ్ఛన్న నిరుద్యోగితను తగ్గించడం
4) ద్రవ్యోల్బణ నియంత్రణ

23. జిల్లా ప్రణాళిక కమిటీ అధ్యక్షుడు ఎవరు?

1) జిల్లా పరిషత్ అధ్యక్షుడు
2) జిల్లా కలెక్టర్
3) మున్సిపాలిటీ అధ్యక్షుడు
4) కార్పొరేషన్ అధ్యక్షుడు

24. ఆంధ్రప్రదేశ్‌లో రెండో పంచవర్ష ప్రణాళిక మొత్తం పెట్టుబడి ఎంత?

1) రూ.279.13 కోట్లు
2) రూ.352.31 కోట్లు
3) రూ.485.23 కోట్లు
4) రూ.179.85 కోట్లు

25. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం - 1994కు మూలం

1) 93వ రాజ్యాంగ సవరణ
2) 42వ రాజ్యాంగ సవరణ
3) 73వ రాజ్యాంగ సవరణ
4) 55వ రాజ్యాంగ సవరణ

26. ఐక్యరాజ్యసమితి భూ పునఃపంపిణీతోపాటు వేటిని భూసంస్కరణలుగా నిర్వచించింది?

1) మతపరమైన భూముల పునఃపంపిణీ
2) వ్యవసాయ పరపతి సంబంధ సంస్కరణలు
3) ప్రభుత్వ భూముల సంబంధ సంస్కరణలు
4) గృహ వసతి సంబంధ సంస్కరణలు

27. ఏ విధానంలో గ్రామం భూమి సంయుక్త స్వామ్యం కింద ఉంటుంది?

1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం
4) పైవేవీ కావు

28. బహుళ రాష్ట్ర సహకార సంస్థల చట్టం - 2002 ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) సహకార సంస్థలకు పరిమిత స్వేచ్ఛ
2) కేంద్రీకృత సహకార సంస్థల యాజమాన్యం
3) ప్రభుత్వ నియంత్రణ, బ్యాంక్ రీ ఫైనాన్స్
4) సహకార సంస్థల ప్రజాస్వామ్య యాజమాన్యం ఉపయోగ స్వేచ్ఛ

29. హైదరాబాద్ సహకార సంస్థల చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 2004
2) 1998
3) 1968
4) 1952

30. సబ్సిడీలను ఏ విధంగా పరిగణిస్తారు?

1) విదేశీ చెల్లింపుల శేషం
2) పన్ను చెల్లింపులు
3) బదిలీ చెల్లింపులు
4) పెన్షన్ చెల్లింపులు

31. మూడో పంచవర్ష ప్రణాళికాంతానికి, నాలుగో పంచవర్ష ప్రణాళిక ప్రారంభానికి మధ్య మూడు సంవత్సరాల 'ప్రణాళిక విరామం' ఉంది. నాలుగో పంచవర్ష ప్రణాళికను ఖరారు చేయడంలో జాప్యానికి కారణం ఏమిటి?

1) హెచ్చు స్థాయి ధరల పెరుగుదల వల్ల ప్రణాళిక వనరులు తగ్గడం
2) 1956 భారత్ - పాకిస్థాన్ విభేదాలు
3) రెండు వరుస సంవత్సరాల క్షామం
4) పైవన్నీ

32. కిందివాటిలో సరికానిది ఏది?

1) ప్రణాళికా సంఘం పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడింది
2) భారత ప్రణాళికా సంఘం ఒక సలహా సంఘం
3) ప్రణాళికా సంఘం పంచవర్ష ప్రణాళికలను తయారు చేస్తుంది
4) ప్రణాళికా సంఘం పంచవర్ష ప్రణాళికలను అమలు చేస్తుంది

33. దీర్ఘదర్శి ప్రణాళికా కాలం

1) 1 - 2 సంవత్సరాలు
2) 5 సంవత్సరాలు
3) 15 - 20 సంవత్సరాలు
4) పైవేవీకావు

34. అభివృద్ధి చెందుతున్న దేశాలకు నిరంతర (రోలింగ్) ప్రణాళికను సూచించిన మొదటి అర్థ శాస్త్రవేత్త

1) ఎ.కె.సేన్ 2) గున్నార్ మిర్డాల్

3) పి.సి. మహలనోబిస్ 4) రోజన్‌స్టీన్ రోడాన్

35. ఎనిమిదో ప్రణాళికలో తీసుకొచ్చిన మార్పు ముందు ప్రణాళికల కంటే భిన్నంగా

1) అవస్థాపన రంగంలో ప్రభుత్వ పెట్టుబడిని కేంద్రీకరించడం

2) ఎగుమతులను ప్రోత్సహించడానికి వ్యవసాయరంగంలో ఎక్కువ పెట్టుబడి

3) హెచ్చు స్థాయి రుగ్మత గల పరిశ్రమల్లో ఎక్కువ పెట్టుబడి

4) ప్రభుత్వరంగ పరివ్యయాన్ని గణనీయంగా తగ్గించడం

36. కిందివాటిని జతపరచండి.

పట్టిక – I	**పట్టిక – II**
A) మొదటి ప్రణాళిక	a) పారిశ్రామికీకరణ
B) రెండో ప్రణాళిక	b) స్వయం సంవృద్ధి
C) అయిదో ప్రణాళిక	c) వ్యవసాయం
D) మూడో ప్రణాళిక	d) పేదరిక నిర్మూలన

1) A – c, B – a, C – d, D – b 2) A – a, B - b, C – c, D – d

3) A – c, B – a, C – b, D – d 4) A – d, B – b, C – c, D – a

37. కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) మొదటి ప్రణాళిక: 1951 – 52 నుంచి 1955 - 56

2) నాలుగో ప్రణాళిక: 1966 – 67 నుంచి 1970 - 71

3) అయిదో ప్రణాళిక: 1974 – 75 నుంచి 1979 - 80

4) ఆరో ప్రణాళిక: 1980 – 81 నుంచి 1984 - 85

38. హోదా ప్రకారం భారత ప్రణాళికా సంఘం అధ్యక్షుడు ఎవరు?

1) ప్రణాళిక మంత్రి 2) ప్రధాన మంత్రి

3) ఆర్థిక (విత్త) మంత్రి 4) రిజర్వ్ బ్యాంక్ గవర్నర్

39. ఏడో ప్రణాళిక కాలంలో ఎక్కువ వనరులు వేటి ద్వారా లభించాయి?

1) విదేశీ మార్గాలు 2) అంతర్జాతీయ సంస్థలు

3) ఐ.ఎం.ఎఫ్., ఐ.బి.ఆర్.డి. 4) స్వదేశీ మార్గాలు

40. నిర్ణీత కాలం కంటే ఒక సంవత్సరం ముందుగా ముగిసిన ప్రణాళిక ఏది?

1) నాలుగో ప్రణాళిక 2) మొదటి ప్రణాళిక

3) అయిదో ప్రణాళిక 4) ఆరో ప్రణాళిక

41. భారతదేశంలో ప్రణాళికా వ్యయం చేయడానికి ఉపయోగపడేది

1) ఎయిడ్ ఇండియా క్లబ్ సహాయం 2) ఓఈసీడీ దేశాల సహాయం

3) ఐఎంఎఫ్ సహాయం 4) స్వదేశీ రుణం, ఇతర మార్గాలు

42. పదో ప్రణాళికలో స్థూల జాతీయోత్పత్తిలో పన్నుల నిష్పత్తి ఎంత శాతం?

1) 11.2 శాతం 2) 10.3 శాతం 3) 9.5 శాతం 4) 9.0 శాతం

43. పదో ప్రణాళికకు బడ్జెట్ సహాయం

1) 60.5 శాతం 2) 55.5 శాతం 3) 65.5 శాతం 4) 50.5 శాతం

44. పదో ప్రణాళిక కాలంలో నిరుద్యోగం

1) పెరిగింది 2) తగ్గింది 3) స్థిరంగా ఉంది 4) ఏదీకాదు

45. 1991 తర్వాత కేంద్ర ప్రభుత్వం అనేక పన్ను సంస్కరణలను తీసుకొచ్చింది. ఎవరి సిఫారసుల ఆధారంగా వీటిని అమలు చేశారు?

1) వాంఛూ కమిటీ 2) రాజ్ కమిటీ

3) రాజా చెల్లయ్య కమిటీ 4) నరసింహం కమిటీ

46. భారతదేశంలో వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించేది

1) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కాదు

3) రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే 4) కేంద్ర ప్రభుత్వం మాత్రమే

47. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల

2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం

3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ

4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

48. 1948లో స్థాపించిన దీర్ఘకాలిక పారిశ్రామిక విత్త సంస్థ ఏది?

1) IDBI 2) IFCI 3) IRCI 4) ICICI

49. వస్తు తయారీ, సేవల రంగ ఉత్పాదకత కంటే పారిశ్రామిక ఉత్పాదకత ఎక్కువగా ఉండే దేశాలు

1) ఇండియా, పాకిస్థాన్ 2) ఆస్ట్రేలియా, న్యూజిలాండ్

3) ఫ్రాన్స్, జర్మనీ 4) ఇంగ్లండ్, అమెరికా

50. కార్మిక సంఘం వేతన పెరుగుదలను సాధించగల పరిస్థితికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) శ్రామికులు ఉత్పత్తి చేసిన వస్తువుల డిమాండ్ అవ్యాకోచం

2) మొత్తం వ్యయంలో శ్రామికులపై వ్యయం తక్కువ అనుపాతం

3) సంపూర్ణ ఉద్యోగిత ఉన్నప్పుడు

4) శ్రామికులను తగ్గించే పరికరాలను సరఫరా చేసినప్పుడు

51. జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ స్థాపన లక్ష్యం

1) పత్తి, జౌళి పరిశ్రమల పునరావాసం, ఆధునికీకరణ

2) మొత్తం పరిశ్రమలను అభివృద్ధి చేయడం

3) భారీ పరిశ్రమలను అభివృద్ధి చేయడం

4) పారిశ్రామిక సంస్థల ఆధునికీకరణకు పరపతి కల్పించడం

52. భారతదేశంలో రాష్ట్ర విత్త సంస్థలు ముఖ్యంగా వేటి అభివృద్ధికి సహాయం చేస్తాయి?

1) పత్తి పరిశ్రమ
2) భారీ పరిశ్రమలు
3) చిన్న, మధ్యతరహా పరిశ్రమలు
4) వ్యవసాయ క్షేత్రాలు

53. మార్పిడి సాగు ముఖ్య లక్షణం ఏమిటి?

1) సాగు స్థలాన్ని మార్చడం
2) నారునాటు సాగు
3) పంటల మార్పిడి
4) కాయధాన్యాల సాగు

54. సహేతుక వ్యవస్థాపకుడు తన ఉత్పత్తిని పెంచడానికి ఉపయోగించే ఉత్పత్తి కారకాల మిశ్రమాల ఆధారితం

1) ఉత్పత్తి కారకాల ధరల నిష్పత్తిని ఉపాంత వ్యయ నిష్పత్తిలోని అనుపాత మార్పుతో భాగించడం

2) ఉత్పత్తి కారకాల ధరల నిష్పత్తిని వస్తువుల ధరల నిష్పత్తిలోని అనుపాత మార్పుతో భాగించడం

3) ఉత్పత్తి కారకాల ధరల నిష్పత్తిని ఉపాంత ఉత్పత్తి నిష్పత్తిలోని అనుపాత మార్పుతో భాగించడం

4) పైవన్నీ

55. లోటు ఆర్థిక విధానం అంటే

1) రెవెన్యూ, క్యాపిటల్ రాబడుల కంటే ఎక్కువగా చేసిన వ్యయాన్ని రిజర్వ్ బ్యాంక్ రుణాల ద్వారా భర్తీ చేయడం

2) అన్ని మార్గాల నుంచి లభించే ఆదాయాలకు, వ్యయాలకు మధ్య తేడా

3) స్వదేశీ విదేశీ వనరులు, రుణాల మధ్య తేడా

4) ప్రభుత్వ నిర్మాణాలు, సంస్థలు, రుణాలపై చేసే క్యాపిటల్ వ్యయం

56. భారతదేశ వ్యవసాయ వెనుకబాటుతనానికి కారణం కానిదేది?

1) తగినంత పరపతి లభించకపోవడం

2) చిన్న తరహా భూకమతాలు

3) ఎక్కువమంది వ్యవసాయదారుల అసమర్థత, అజ్ఞానం

4) అధిక దిగుబడినిచ్చే వంగడాల అభివృద్ధి

57. 'నాబార్డు' ఒక

1) సహకార బ్యాంకు

2) రిజర్వ్ బ్యాంకు అనుబంధ సంస్థ

3) ప్రైవేట్ బ్యాంకు

4) స్వయం ప్రతిపత్తిగల ప్రభుత్వరంగ సంస్థ

58. వ్యవసాయ ధరల విధాన లక్ష్యం కానిదేది?

1) వ్యాపారులకు చాలినంత లాభాలు కల్పించడం

2) వినియోగదారులకు సరైన ధర కల్పించడం

3) వ్యవసాయదారులకు లాభసాటి ధర కల్పించడం

4) వ్యవసాయదారుల ఆదాయంలో తీవ్ర మార్పులను నివారించడం

59. భారతదేశంలో అత్యున్నత స్థాయి అనుబంధ ద్రవ్య సంస్థ ఏది?

1) బ్యాంక్ ఆఫ్ ఇండియా

2) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

3) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

60. ప్రస్తుత అంచనాల ప్రకారం స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ, అనుబంధ వృత్తుల శాతం

1) 21.0 2) 23.0 3) 22.0 4) 22.5

61. ఆంధ్రప్రదేశ్‌లో భారీ, మధ్యతరహా పరిశ్రమల ఉద్యోగిత స్థాయి

1) 8.3 లక్షలు 2) 15.3 లక్షలు 3) 1.2 కోట్లు 4) 2.1 కోట్లు

62. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్‌రంగం లక్షణం

1) మిగులు ఉత్పత్తి

2) మార్పిడి, పంపిణీ నష్టాలు

3) హెచ్చు గుణాత్మక శక్తి

4) అణు, సౌర మార్గాలు

63. ఆంధ్రప్రదేశ్‌లో అడవుల శాతం ఎంత?

1) 22.37% 2) 60.53% 3) 40.29% 4) 15.15%

64. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పేదరిక నిష్పత్తులకు ఆధారం

1) రంగరాజన్ కమిటీ పద్ధతి

2) రాజా చెల్లయ్య కమిటీ పద్ధతి

3) రాజమన్నార్ కమిటీ పద్ధతి

4) లకడావాలా కమిటీ పద్ధతి

65. పేదలకు కల్పించే సబ్సిడీలు ధనాత్మక ప్రభావాన్ని చూపేది

1) జాతీయాదాయం 2) వ్యయార్హ ఆదాయం

3) గ్రామీణ ఆదాయం 4) పంచాయతీ ఆదాయం

66. గ్రామీణ విత్తంలో సూక్ష్మ విత్తం కింద చేసిన రుణాలను రీ ఫైనాన్స్ చేసే సంస్థ ఏది?

1) RBI 2) IFC 3) IBRD 4) NABARD

67. ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా పరిశ్రమల రుగ్మతకు కారణం

1) ప్రభుత్వ పోషణ 2) నైపుణ్యమున్న శ్రామికుల లభ్యత

3) చెల్లించని బ్యాంకు రుణం 4) ఎగుమతుల డిమాండు తగ్గుదల

68. కిందివారిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యులు కానివారు ఎవరు?

1) వ్యవసాయదారుడు 2) వ్యాపారి

3) ప్రభుత్వ ప్రతినిధి 4) బ్యాంకర్

69. మూలధన సబ్సిడీ పథకం కింద శీతల గిడ్డంగులకు ఇచ్చే సబ్సిడీ ఎంత?

1) 10 శాతం 2) 25 శాతం 3) 40 శాతం 4) 35 శాతం

70. ఎగుమతి దిగుమతుల బ్యాంకు నెలకొల్పడానికి ఉద్దేశించిన ప్రాంతం

1) విశాఖపట్నం 2) కాకినాడ 3) రంగారెడ్డి 4) గుంటూరు

71. 'హబ్ ఆఫ్ ఇమిటేషన్ జ్యుయలరీ' ని ఎక్కడ నెలకొల్పారు?

1) విశాఖపట్నం 2) మచిలీపట్నం

3) నిజాంపట్నం 4) నర్సీపట్నం

72. ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలో వ్యవసాయ కూలీలు ఎక్కువగా ఉన్నారు?

1) తూర్పుగోదావరి 2) మహబూబ్‌నగర్

3) పశ్చిమ గోదావరి 4) ఖమ్మం

73. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జనసాంద్రత ఉన్న జిల్లా ఏది?

1) హైదరాబాద్ 2) విజయనగరం 3) చిత్తూరు 4) గుంటూరు

74. ఆంధ్రప్రదేశ్‌లో పదకొండో పంచవర్ష ప్రణాళికలో ఆశించిన పారిశ్రామిక వృద్ధి రేటు ఎంత?

1) 11 శాతం 2) 12 శాతం 3) 10 శాతం 4) 8 శాతం

75. ఆంధ్రప్రదేశ్‌లో బయోటెక్నాలజీ పార్కును ఏ గ్రామంలో నెలకొల్పారు?

1) తురకపల్లి 2) ఉప్పలపాడు

3) రవిర్యాల 4) పరవాడ

76. శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్ దేని సంరక్షణకు ప్రసిద్ధి?

1) రీనో 2) ఒంటె 3) పెద్ద పులి 4) హిప్పో

77. ఎగుమతుల డిమాండ్, హెచ్చు లాభాల వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని వరి పండించే భూముల్లో ఏ పంటను మార్పిడి చేశారు?

1) గోధుమ 2) ద్రాక్ష తోటలు

3) మిరప 4) రొయ్యల పెంపకం

78. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన పొదుపులో మొదటి స్థానాన్ని పొందిన సంస్థ ఏది?

1) APGENCO 2) APSRTC 3) APSEB 4) APPSC

79. ఆంధ్రప్రదేశ్‌లోని కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉద్యోగాలు సంపాదించేలా శిక్షణ ఇచ్చే సంస్థ/పథకం

1) జవహర్ రోజ్‌గార్ యోజన 2) జవహర్ విజ్ఞాన కేంద్రాలు

3) జవహర్ ఆవాస్ యోజన 4) జవహర్ సాంకేతిక కేంద్రాలు

80. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపాలిటీలకు చెందిన బిల్లులు, రుసుములను వసూలు చేసే సంస్థ

1) ఇ-గవర్నెన్స్ 2) ఇ-ఓటింగ్ 3) ఇ-సేవ 4) ఇ-నెట్

81. ఆంధ్రప్రదేశ్‌లోని పర్యటక ప్రాంతమైన అరకులోయ ఎక్కడ ఉంది?

1) మదనపల్లి 2) రాజమండ్రి 3) విశాఖపట్నం 4) వరంగల్

82. 'వంశధార' అనేది ఆంధ్రప్రదేశ్‌లో దేని పేరు?

1) నది 2) సరస్సు

3) విద్యుత్ పరిశ్రమ 4) పక్షుల పెంపక కేంద్రం

83. వెదురు ఎక్కువగా లభించే ప్రాంతం ఏది?

1) గుంటూరు 2) అనంతపురం 3) ఖమ్మం 4) ప్రకాశం

84. ఉపాంత కార్మికులు అంటే ఎవరు?

1) సంవత్సరంలో 6 నెలలు కంటే తక్కువ పని చేసేవారు

2) సంవత్సరంలో 6 నెలలు కంటే ఎక్కువ పని చేసేవారు

3) సంవత్సరంలో 9 నెలలు కంటే ఎక్కువ పని చేసేవారు

4) సంవత్సరంలో 10 నెలలు పని చేసేవారు

85. ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రధానంగా

1) ప్రత్యామ్నాయ పెట్టుబడులు 2) మూలధన పెట్టుబడులు

3) అనాశ్రిత పెట్టుబడులు 4) ప్రేరిత పెట్టుబడులు

86. రైతు మిత్ర గ్రూప్ (RMG)లో చిన్న, ఉపాంత రైతులు మాత్రమే కాకుండా కిందివారిలో ఎవరు సభ్యులుగా ఉంటారు?

1) భూస్వామి 2) కౌలుదారు 3) స్థానిక ఎమ్మెల్యే 4) స్థానిక ఎంపీ

87. ప్రైవేట్ రంగానికి విత్త సహాయం లక్ష్యంగా 1955లో ఏర్పాటు చేసిన ఆర్థిక సంస్థ ఏది?

1) IDBI 2) IFC 3) ICICI 4) LIC

88. APIDC దేనికి ఎక్కువ తోడ్పాటును అందించింది?

1) వ్యవసాయం
2) ఇంజినీరింగ్, ఎలక్ట్రిక్ విభాగాలు
3) ఫార్మాస్యూటికల్ విభాగం
4) జౌళి పరిశ్రమ

89. మండల ప్రణాళికా సంఘంలో సభ్యులు కానివారు?

1) ముఖ్యమంత్రి
2) పార్లమెంటు సభ్యుడు
3) శాసన సభ్యుడు
4) ఎస్సీ, ఎస్టీ సభ్యులు

90. ICDS పథకాన్ని ఏ లక్ష్యంతో ప్రవేశపెట్టారు?

1) స్త్రీ సాధికారత
2) శిశు అభివృద్ధి
3) జనాభా నియంత్రణ
4) సామాజిక సేవల అభివృద్ధి

91. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిని తెలియజేసేది

1) ఉత్పత్తి అవకాశ వక్రరేఖ బయటకు మారడం
2) ఉత్పత్తి అవకాశ వక్రరేఖ కిందకు దిగడం
3) ఉత్పత్తి అవకాశ వక్రరేఖ పైకి వెళ్లడం
4) వక్రరేఖలో మార్పు ఉండదు

92. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే

1) స్త్రీల నిరుద్యోగిత
2) 60 ఏళ్లు పైబడినవారి నిరుద్యోగిత
3) ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

93. 'కనీస అవసరాల పథకం'లో కింది ఏ అంశాన్ని చేర్చలేదు?

1) సామాజిక అడవులు
2) ప్రాథమిక విద్య
3) పట్టణ మురికివాడల అభివృద్ధి
4) గ్రామీణ నీటి సరఫరా

94. IRDP పథకం లక్ష్యం కానిది ఏది?

1) గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడం
2) పేదల ఆదాయ స్థాయిని పేదరిక రేఖపైకి మారేలా చేయడం
3) ఆదాయాన్ని సమకూర్చే ఆస్తులు సంపాదించడానికి గుర్తించిన గ్రామీణ కుటుంబాలకు రుణాలు, సబ్సిడీలు కల్పించడం
4) భారీ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పించడం

95. మూలధన - ఉత్పత్తి నిష్పత్తి అంటే

1) ఆర్థిక వ్యవస్థలోని కొన్ని రంగాల్లో కొంత కాలం వరకు ఉండే మూలధన ఉత్పాదకత

2) ఒక యూనిట్ ఉత్పత్తి సాధించడానికి అవసరమైన మూలధన యూనిట్లు

3) మూలధన ప్రతిఫలం

4) పెట్టుబడి వృద్ధి రేటు

96. దశలవారీ వృద్ధి సిద్ధాంతాన్ని వివరించిన శాస్త్రవేత్త

1) కోలిన్ క్లార్క్ 2) సైమన్ కుజినెట్స్

3) డబ్ల్యు.డబ్ల్యు.రోస్టో 4) పాల్ శామ్యూల్‌సన్

97. కిందివాటిలో స్వేచ్ఛా వ్యాపార క్షేత్రమైన రేవు పట్టణం ఏది?

1) మార్మగోవా 2) కాండ్ల 3) ముంబయి 4) కొచ్చిన్

98. భారతదేశపు విదేశీ చెల్లింపుల స్థితిని మెరుగుపరచడానికి ఉపయోగపడని చర్య

1) ఎగుమతులపై ఎక్కువ సుంకాన్ని విధించడం

2) దిగుమతి ప్రత్యామ్నాయాన్ని ప్రోత్సహించడం

3) దిగుమతిపై ఎక్కువ సుంకాన్ని విధించడం

4) రూపాయి మూల్యహీనీకరణ

99. అభివృద్ధిలో నవకల్పన చాలా ప్రాముఖ్యమైందని వివరించిన అర్థ శాస్త్రవేత్త

1) రాబర్ట్ సోలో 2) మీడ్ 3) హ్లామింట్ 4) షుంపీటర్

100. మూలధన కల్పన డిమాండ్ వైపు నుంచి సంతులిత వృద్ధి ద్వారా పేదరిక వలయాన్ని భేదించవచ్చని చెప్పిందెవరు?

1) ఆర్. సర్క్‌సీ 2) ఎ.ఒ. హర్షమాన్

3) డబ్ల్యు.డబ్ల్యు. రోస్టో 4) హెచ్. లెబన్‌స్టీన్

101. హాన్‌సన్ ఆర్థిక వృద్ధి సిద్ధాంతాన్ని ఎలా పిలుస్తారు?

1) క్లిష్ట కనిష్ఠ సిద్ధాంతం 2) నవకల్పన సిద్ధాంతం

3) సంతులిత వృద్ధి సిద్ధాంతం 4) దీర్ఘకాల స్తంభన సిద్ధాంతం

102. సోలో వివరించిన దీర్ఘకాల వృద్ధి నమూనా ఎవరి నమూనా కంటే మెరుగైంది?

1) జె.ఇ. మీడ్ 2) జె. రాబిన్‌సన్

3) ప్యాసినెట్టి 4) హారడ్ - డోమర్

103. ఆర్థిక వృద్ధి జరుగుతున్నప్పుడు ప్రతి శ్రామికుడి ఉత్పత్తి అసమానతలు

1) తగ్గుతాయి 2) ఎక్కువగా పెరుగుతాయి

3) స్థిరంగా ఉంటాయి 4) ఏదీకాదు

104. హెచ్. లెబన్‌స్టీన్ ప్రకారం ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో 'వృద్ధి ప్రతినిధులు' ఎవరు?

ఎ. వ్యవస్థాపకులు
బి. పెట్టుబడిదారులు
సి. పొదుపు చేసేవారు
డి. నవకల్పన చేసేవారు

1) ఎ, డి 2) బి, సి 3) ఎ, సి 4) అందరూ

105. పొదుపు చేయడం అనేది

1) ఏకైక వృద్ధి నిర్ణాయక అంశం
2) పెద్ద వృద్ధి నిర్ణాయక అంశం
3) వృద్ధి నిర్ణాయక అంశాల్లో ఒకటి
4) వృద్ధితో సంబంధం లేని అంశం

106. మానవాభివృద్ధి సూచీ నిర్మాణంలో ఉపయోగించని అంశమేది?

1) విజ్ఞానం
2) జీవితకాల పరిమితి
3) అవినీతి
4) జీవన ప్రమాణం

107. 21వ శతాబ్దంలో అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి లక్షణం

1) ప్రభుత్వరంగం పాల్గొనడం
2) ప్రభుత్వ పోషణ
3) ప్రైవేటురంగం పాల్గొనడం
4) ఏకస్వామ్యం

108. 2001 గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో నివాసయోగ్యం కాని గ్రామాల సంఖ్య

1) 1414
2) 26,586
3) 505
4) 10,275

109. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం నీటిపారుదల విస్తీర్ణంలో కాలువల ద్వారా సాగయ్యే విస్తీర్ణమెంత?

1) 35.8 %
2) 38.5 %
3) 58.3 %
4) 85.3 %

110. 1990 దశాబ్దంలో విధించిన మద్యపాన నిషేధ ఫలితం

1) సారా తాగడంలో తగ్గుదల
2) పన్నుల రాబడిలో తగ్గుదల
3) ఆత్మహత్యల తగ్గుదల
4) పొగతాగడంలో తగ్గుదల

111. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయరంగంలో అల్ప ఉత్పాదకతకు కారణం

1) స్వల్ప మూలధనకల్పన
2) స్వల్ప యాంత్రికీకరణ
3) హెచ్చు పారిశ్రామికీకరణ
4) హెచ్చు పట్టణీకరణ

112. U5MR భావన దేన్ని సూచిస్తుంది?

1) పురుష మరణాల రేటు
2) స్త్రీల మరణాల రేటు
3) ప్రసూతి మరణాల రేటు
4) శిశు మరణాల రేటు

113. వైద్యనాథన్ కమిటీ ఏ అంశంపై అధ్యయనం చేసింది?

1) ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు
2) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
3) గమన నిర్దేశిక బ్యాంకు పథకం
4) గ్రామీణ బ్యాంకులు

114. 2001 నివేదిక ప్రకారం మానవాభివృద్ధి సూచీ ఆధారంగా దేశంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో నిలిచింది?

1) 11
2) 1
3) 10
4) 9

115. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకం ఏది?

1) సర్వశిక్ష అభియాన్
2) ఆరోగ్యశ్రీ
3) ఐ.ఆర్.డి.పి.
4) మిలియన్ బావుల పథకం

116. పదకొండో పంచవర్ష ప్రణాళిక కాలానికి రాష్ట్ర వృద్ధి రేటును ఎంత శాతంగా అంచనా వేశారు?

1) 6 శాతం
2) 8 శాతం
3) 7 శాతం
4) 9 శాతం

117. ఆంధ్రప్రదేశ్‌లో రైతుబజార్ల ముఖ్య లక్ష్యం

1) గుణాత్మక వస్తువుల అమ్మకం
2) తక్కువ ధరలకు కూరగాయల అమ్మకం
3) దళారుల తొలగింపు
4) అమ్మకాలపై ఆంక్షల తగ్గింపు

118. 'శాశ్వత పరిష్కారం' అనేది దేని లక్షణం

1) రైత్వారీ విధానం
2) మహల్వారీ విధానం
3) జమీందారీ విధానం
4) సాంప్రదాయ విధానం

119. పంటల బీమాను చేపట్టిన సంస్థ ఏది?

1) జీవిత బీమా సంస్థ
2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీవిత బీమా
3) సాధారణ బీమా సంస్థ
4) బిర్లా సన్‌లైఫ్

120. 'బెరోజ్‌గారి హఠావో' దేనికి సంబంధించింది?

1) నిరుద్యోగ నిర్మూలన
2) పేదరిక నిర్మూలన
3) నిరక్షరాస్యత నిర్మూలన
4) మత విభేదాల నిర్మూలన

121. భారతదేశంలో ఎక్కువ జనసాంద్రత ఉన్న రాష్ట్రం ఏది?

1) బీహార్
2) ఉత్తరప్రదేశ్
3) తమిళనాడు
4) కేరళ

122. భారతదేశంలో భూసంస్కరణల లక్ష్యం కానిదేది?

1) భూసమత్వ పంపిణీ ఎక్కువగా సాధించడం
2) వ్యవసాయ ఉత్పత్తుల ఆటంకాలు తొలగించడం
3) భూమిపై ప్రభుత్వ నియంత్రణ పెంచడం
4) భూపంపిణీ అసమానత్వాన్ని పెంచడం

123. వ్యవసాయ నిర్మాణాన్ని వృద్ధిపరచడానికి చేపట్టిన చర్య

1) దళారుల నిర్మూలన
2) కమతాల సమీకరణ
3) కౌలు హామీ లాంటి కౌలుదారీ సంస్కరణలు
4) పైవన్నీ

124. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అధిక జనాభా పెరుగుదలకు కారణం

1) తక్కువ మరణాల రేటు
2) ఎక్కువ మరణాల రేటు
3) కొన్ని చోట్ల ఎక్కువ రేటు, కొన్ని చోట్ల తక్కువ రేటు జననాలు
4) అధిక జననాల రేటు, అల్ప మరణాల రేటు

125. భారతదేశ భూభాగంలో అడవులు ఎంత శాతం విస్తరించి ఉన్నాయి?

1) 18
2) 26
3) 22
4) 24

126. పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?

1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

127. 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో వ్యవసాయం, దాని అనుబంధ వృత్తులపై ఆధారపడినవారు ఎంత శాతం?

1) 65 శాతం
2) 72 శాతం
3) 60 శాతం
4) 82 శాతం

128. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణానికి ముఖ్య కారణం

1) సమష్టి సప్లయి పెరగడం
2) సమష్టి సప్లయి తగ్గడం
3) సమష్టి డిమాండ్ పెరగడం
4) సమష్టి డిమాండ్ తగ్గడం

129. ప్రకృతిసిద్ధ రబ్బరును ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రం?

1) తమిళనాడు
2) కేరళ
3) అసోం
4) ఆంధ్రప్రదేశ్

130. ఆంధ్ర తీరప్రాంతం, ఒడిశా ఎదుర్కొనే ప్రకృతి వైపరీత్యాలు

1) తుపానులు
2) భూకంపాలు
3) భూచరియలు విరగడం
4) క్షామాలు

131. ఏ దేశాల అనుభవాల ఆధారంగా హారడ్ - డోమర్ ఆర్థిక వృద్ధి సిద్ధాంతం నిర్మితమైంది?

1) అభివృద్ధి చెందుతున్న దేశాలు
2) అభివృద్ధి చెందని దేశాలు
3) పురోగమించిన పెట్టుబడిదారీ వ్యవస్థలు
4) సామాజిక వ్యవస్థలు

132. సైమన్ కుజ్నెట్స్ ప్రకారం ఆర్థికాభివృద్ధి ప్రాతిపదికకు ఉపయోగపడేది

1) ఈ మధ్య కాలంలో చాలా పురోగమించిన ఆర్థిక వ్యవస్థలు

2) ప్రాచీన కాలంలోని పేద ఆర్థిక వ్యవస్థలు

3) పెట్రోలు ఉత్పత్తి చేసే దేశాలు, వాటి చరిత్ర

4) పైవేవీకావు

133. ఆర్థికవృద్ధితో పాటు కలిగే మార్పు

1) వ్యవసాయం నుంచి పక్కకు
2) ఉత్పత్తి నుంచి పక్కకు
3) వ్యవసాయానికి అనుకూలంగా
4) సేవల రంగం నుంచి పక్కకు

134. ఆర్థికాభివృద్ధిలో వ్యవస్థాపకుడి పాత్రను వివరించిన శాస్త్రవేత్త

1) హర్షమాన్
2) నర్క్సీ
3) రోజన్‌స్టీన్ రోడన్
4) స్కిటోవిస్కి

135. 'నీలి విప్లవం' దేనికి సంబంధించింది?

1) కోళ్ల పరిశ్రమ
2) తాగునీరు
3) చేపల పెంపకం
4) అంతరిక్ష పరిశోధన

136. కేంద్ర ప్రభుత్వానికి రాబడి మార్గం కానిదేది?

1) భూమి శిస్తు

2) కస్టమ్ సుంకాలు

3) పొగాకు, ఇతర ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం

4) వ్యవసాయ ఆదాయేతర ఆదాయాలపై పన్ను

137. కిందివాటిలో ద్రవ్య, కోశ వ్యవస్థలకు సంబంధం లేని అంశమేది?

1) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ నోట్లను జారీ చేస్తుంది

2) కరెన్సీ నోట్ల జారీలో రిజర్వ్ బ్యాంక్ 'శాతం' విధానాన్ని అవలంబిస్తుంది

3) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వాణిజ్య బ్యాంకుల కంటే భిన్నమైనవి

4) దేశాధ్యక్షుడు ప్రతి 4 సంవత్సరాలకు విత్త సంఘాన్ని నియమిస్తాడు.

138. రిజర్వ్ బ్యాంక్ నిర్వచనం ప్రకారం సమష్టి ద్రవ్య వనరులు (M_3) అంటే

1) బ్యాంకుల్లోని నికర డిమాండ్ డిపాజిట్లు, నికర టైమ్ డిపాజిట్ల మొత్తం

2) ప్రజల వద్ద ఉన్న కరెన్సీ, రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉండే ఇతర డిపాజిట్లు

3) పైవేవీకావు

4) పైవన్నీ

139. కిందివాటిలో వేటిని సమీప ద్రవ్యంగా పరిగణించరు?

1) డిమాండ్ డిపాజిట్లు
2) ట్రెజరీ బిల్లులు
3) పొదుపు, పరపతి వాటాలు
4) టైమ్ డిపాజిట్లు

140. రూ.1,000 డిపాజిట్ రూ.5,000కు పెరిగితే, ఆ డిపాజిట్ విలువ గుణకం ఎంత?

1) 6.0
2) 5.0
3) 4.0
4) 2.5

141. 'a' డిపాజిట్, 'r' క్యాష్ రిజర్వ్ రేషియోగా ఉండే డిపాజిట్ గుణకం సూత్రం ఏది?

1) $a \times r$
2) $\frac{a}{r}$
3) $\frac{a}{1-r}$
4) $\frac{a}{1+r}$

142. ద్రవ్య సప్లయ్ అనేది

1) ఒక నిల్వ భావన
2) ఒక ప్రవాహ భావన
3) నిల్వ, ప్రవాహాల భావన
4) నిల్వ భావన కాదు, ప్రవాహ భావన కాదు

143. ద్రవ్యేతర ఉపయోగాల్లో విలువ ఉన్న ద్రవ్యం, దాని విలువ హెచ్చుగా ఉండే ఉపయోగాల వైపు కదలడం

1) పిగూ ప్రభావం
2) గోస్సెన్ సూత్రం
3) గ్రేషమ్స్ సూత్రం
4) ద్రవ్య పరిమాణ సిద్ధాంతం

144. హెచ్చు శక్తి ఉన్న ద్రవ్యం అంటే

1) కరెన్సీ, డిమాండ్ డిపాజిట్లు
2) కరెన్సీ, రిజర్వులు, ఇతర కేంద్రీయ బ్యాంకు లావాదేవీలు
3) వాణిజ్య బ్యాంకుల అప్పులు
4) బ్యాంకుల డిమాండ్, టైమ్ డిపాజిట్లు

145. బ్యాంకు డిపాజిట్ల గుణకం దేన్ని సూచిస్తుంది?

1) రిజర్వ్ రేషియో, మొత్తం డిపాజిట్ల విలోమ సంబంధం
2) డిపాజిట్ల పరిమాణంతో సంబంధం లేని రిజర్వ్ రేషియో
3) కరెన్సీ పరిమాణం, డిపాజిట్ల పరిమాణ విలోమ సంబంధం
4) ద్రవ్య సప్లయ్, వడ్డీ రేట్ల మధ్య క్లిష్టతర సంబంధం

146. ద్రవ్య వేగం అంటే

1) ఆదాయానికి ద్రవ్య డిమాండ్ నిష్పత్తి (Md/Y)
2) ఒక కాలంలోని జాతీయదాయానికి సాపేక్ష సగటు ద్రవ్య టర్నోవర్ (Y/M)
3) 1, 2
4) ఏదీకాదు

147. ద్రవ్యోల్బణ లబ్ధిదారులు

ఎ. వేతన సంపాదకులు　　బి. పింఛన్‌దారులు

సి. ఈక్విటీలు ఉన్నవారు　　డి. రుణగ్రస్థులు

1) ఎ, బి మాత్రమే　　2) ఎ, బి, సి మాత్రమే

3) ఎ, సి, డి మాత్రమే　　4) సి, డి మాత్రమే

148. 'ద్రవ్యోల్బణం అవాంఛనీయం, ప్రతిద్రవ్యోల్బణం తాత్కాలిక ఆవశ్యకమే అయినప్పటికీ ఈ రెండింటిలో ప్రతిద్రవ్యోల్బణమే ప్రమాదకరమైంది' అనే అభిప్రాయాన్ని వ్యక్తపరచినవారు

1) జె.ఆర్. హిక్స్　　2) జె.ఎం. కీన్స్　　3) మార్షల్　　4) ఎ.సి. పిగూ

149. కింది పట్టికలో వివిధ వడ్డీ రేట్ల వద్ద ద్రవ్య డిమాండ్, సప్లయ్ ఉన్నాయి.

వడ్డీ రేటు:	1%	2%	3%	4%	5%
డిమాండ్ (రూ. కోట్లలో):	0	8	5	4	3
సప్లయ్ (రూ. కోట్లలో):	1	3	5	7	8

ఈ దత్తాంశాన్ని ఉపయోగించి ప్రస్తుత వడ్డీరేటును గుర్తించండి.

1) 5%　　2) 2%　　3) 4%　　4) 3%

150. కేంద్ర ప్రభుత్వం విధిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకునే పన్ను ఏది?

ఎ. ఆదాయపన్ను　　బి. కేంద్ర ఎక్సైజ్ సుంకం

సి. కస్టమ్స్ సుంకం　　డి. కార్పొరేషన్ పన్ను

1) ఎ, సి, డి　　2) సి, డి　　3) ఎ, బి, డి　　4) బి, సి, డి

సమాధానాలు

1-4; 2-2; 3-3; 4-2; 5-1; 6-2; 7-3; 8-4; 9-2; 10-4; 11-4; 12-2; 13-1; 14-2; 15-2; 16-1; 17-2; 18-4; 19-1; 20-4; 21-1; 22-2; 23-2; 24-4; 25-3; 26-2; 27-2; 28-4; 29-4; 30-3; 31-4; 32-1; 33-3; 34-2; 35-4; 36-1; 37-2; 38-2; 39-4; 40-3; 41-4; 42-2; 43-2; 44-1; 45-3; 46-2; 47-3; 48-2; 49-2; 50-3; 51-2; 52-3; 53-3; 54-1; 55-2; 56-4; 57-2; 58-1; 59-3; 60-1; 61-1; 62-2; 63-1; 64-4; 65-2; 66-4; 67-3; 68-4; 69-2; 70-1; 71-2; 72-2; 73-2; 74-3; 75-1; 76-3; 77-4; 78-2; 79-2; 80-3; 81-3; 82-1; 83-3; 84-1; 85-2; 86-2; 87-3; 88-2; 89-1; 90-2; 91-3; 92-4; 93-1; 94-4; 95-2; 96-3; 97-2; 98-1; 99-4; 100-1; 101-4; 102-4; 103-2; 104-4; 105-2; 106-3; 107-3; 108-1; 109-1; 110-2; 111-2; 112-4; 113-1; 114-3; 115-2; 116-4; 117-3; 118-3; 119-3; 120-3; 121-1; 122-4; 123-4; 124-4; 125-3; 126-4; 127-3; 128-3; 129-2; 130-1; 131-3; 132-1; 133-1; 134-2; 135-3; 136-1; 137-4; 138-1; 139-4; 140-2; 141-2; 142-2; 143-1; 144-2; 145-1; 146-2; 147-4; 148-2; 149-1; 150-2.